జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 4



# కళ్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా

- దేశంలోనే ఉత్తమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజాసంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం... ఎమ్మెల్యే జారె

2 లో...



# క్వార్టర్ల రెంట్ బకాయి వసూళ్లకు బాధ్యులేవరూ..!

- రూ. 1.59 కోట్లు పేరు కుపోయిన బకాయిలు
- కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు!
- క్వార్టర్లను సంస్థకు అప్పగించిన వైనం
- ఏళ్ల తరబడి ఉన్న వారి రెంట్ ఎవరూ కట్టేనో!
- క్వార్టర్లను స్వాధీనం చేసుకున్న సమయంలో రెంట్ వసూల్ చేయరా
- నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు...!
- వారు ఆ క్వార్టర్లను కిరాయిలకు ఇచ్చిన వైనం
- అనర్హ్యత క్వార్టర్ల లెక్క తేల్చరూ..!
- క్వార్టర్ల కేటాయింపు వెనుక మతలబు ఏమిటో
- అధికారులు జర దృష్టి సాధించరూ...!




2 లో..

సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికులకు సింగరేణి క్వార్టర్లను కేటాయించడం సర్వసాధారణం. కానీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం క్వార్టర్ల కేటాయింపు పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుందని చెప్పొచ్చు. ఇలా ఇప్పుడు ముబ్బడిగా క్వార్టర్లను కేటాయించడం వల్ల రూ. కోట్లు రెంట్ ల రూపంలో బకాయిలు పేరుకుపోయి వస్తువులు కష్టతరమయ్యే పరిస్థితి నెలకొంది. అసలు కాంట్రాక్టు ఉ ద్యోగులకు ఏ ప్రాతిపదికన క్వార్టర్లను కేటాయించారో అర్థంకాని ప్రశ్నగానే మిగిలిపోయింది. ఇలా ఇష్టానుసారంగా క్వార్టర్ల కేటాయింపు వల్ల ఇల్లందు ఏరియాలో సుమారుగా రూ. 1.59 కోట్ల వరకు రెంట్ బకాయిలు పెరిగిపోయాయి. ఇప్పుడు ఆ రెంట్ బకాయిల వసూళ్లకు బాధ్యులేవరో తెలియాల్సి ఉంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి



# జిల్లా స్థాయి రహదారుల భద్రత

మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం

- ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ
- మాదకద్రవ్యాల అరికట్టేందుకు కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ , ఫిబ్రవరి 19 , ప్రజాజ్యోతి:** జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూ–టర్న్ వద్ద ఐదు ప్రమాదాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రీ ఇంక్లైన్, అశ్వరావుపేట, నారావారిగూడెం, ఇల్లందు

మిగతా 2 లో...

# ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం

- రూ.90 లక్షల రూపాయలతో వివేకానంద కూడలిలో సిసి రోడ్డు నిర్మాణం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :** రహదారి విస్తరణ సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా వివేకానంద కూడలిలో సిసి రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.90 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్‌బాబు, కౌన్సిలర్లు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ

మిగతా 2 లో...

# సేంద్రీయ వ్యవసాయంపై అన్నదాతలు దృష్టి సారించాలి

- ఆర్గానిక్ మిర్చి సాగును పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** అన్నదాతలు కృత్రిమ సాగు వైపు కాకుండా సేంద్రీయ (ఆర్గానిక్) వ్యవసాయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి సేంద్రీయ ఎరువులతో సాగుచేసిన మిర్చి తోటను పరిశీలించారు. అనంతరం రైతును సేంద్రీయంగా సాగుచేసిన మిర్చికి ఏం వాడారు... దిగుబడి ఎంత వస్తుంది... ఖర్చు ఏ మేరకు అవుతుందనే దానిపై క్షుణ్ణంగా

మిగతా 2 లో...

## సేంద్రీయ వ్యవసాయంపై అన్నదాతలు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్నారు. రసాయన ఎరువులు వాడి రైతులు వ్యవసాయం చేస్తున్నారని ఈ పద్ధతికి స్వస్తి చెప్పి సేంద్రీయ సాగుపై దృష్టి సారిస్తే పెట్టుబడి కొంత మేరకు ఎక్కువగా ఉన్నప్పటికీ అధిక లాభాలు సాధిస్తారన్నారు. కాలానికి అనుగుణంగా అన్నదాతలు ఏ కాలంలో ఏ పంట వేస్తే లాభం ఉంటుందో గ్రహించాలన్నారు. నేటి ఆధునిక యుగంలో రైతులు రసాయనాలతో కూడిన పంటలు సాగుచేయడం వల్ల సరైన దిగుబడులు రాక నష్టాలను చవిచూస్తున్నారన్నారు. అన్నదాతలు నూతన పద్ధతులతో సేంద్రీయ వ్యవసాయం చేపట్టాలని, ఒక పంటే కాకుండా కూరగాయలు, పామాయిల్, తేనెటీగలు, చేపల పెంపకం వంటి వాటిపై దృష్టి సారిస్తే అధిక లాభాలు ఉంటాయని గుర్తుచేశారు. ఆదర్శ రైతుగా ఉన్న యారం లక్ష్మిరెడ్డి సేంద్రీయ వ్యవసాయంతో మిర్చి సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధిస్తుండటం అభినందనీయమన్నారు. లక్ష్మిరెడ్డితో పాటు మేడేపల్లి ఉదయ్కుమార్, పోతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారని, ఉదయ్ కుమార్ సేంద్రీయ వరిధాన్యం పండిస్తున్నారన్నారు. మండలంలోని రైతులకు సేంద్రీయ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలని వీరికి సూచించారు. సేంద్రీయ సాగుచేపట్టే రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని కలెక్టర్ వివరించారు. నేటి ఆధునిక పద్ధతులతో మండలంలో రైతులు సేంద్రీయ వ్యవసాయంపైనే దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆరబోసిన మిర్చిని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి దంపతులతో పాటు రైతులు ఉదయ్ కుమార్, వెంకట్రామిరెడ్డిలను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఏడీఏ తాతారావు, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని దేశంలోనే అద్భుతమైన సంక్షేమ పథకాలను అందిస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 84 మంది కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు సుమారు 84.09 లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు లబ్దిచేకూరే విధంగా ప్రభుత్వపథకాలని రూపొందించి, అత్యంత పారదర్శకతతో వారికి అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వివాహం చేసుకున్న పేద ప్రజలను ఆదుకోవాలని, అండగా నిలవాలన్న ఆశయాన్ని గుర్తించి పని చేస్తున్నామన్నారు. అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమంగా తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్‌బాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ పలువురు కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి...)



రహదారి విస్తరణ పనులు ప్రారంభమైనప్పటి నుండి అనేకసార్లు ఈ కూడలిలో బీటీ పోస్తున్న ఇబ్బందులు తప్పట్లేదని, గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువలన ప్రత్యేకంగా సిసి రోడ్ నిర్మాణానికి నిధులు సాధించి పనులు ప్రారంభించామన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని అభివృద్ధి పనులను కూడా ముందు తరాలు గుర్తుంచుకునేలా నాణ్యతగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రహదారుల భద్రత

(మొదటి పేజీ తరువాయి...)



ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం, సుజాతనగర్, చుంచుపల్లి, అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ, వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్, సైన్ బోర్డులు, సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్, రవాణా , వైద్యశాఖల సమన్వయంతో సేకరించి నేషనల్ హైవే ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట, అల్లపల్లి, అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఎన్ సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్ స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్ లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి డి–అడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డి–అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని, తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డి–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు..?

- బాధ్యులను వదిలి అమాయకులపై చర్యలా..?

**టేకులపల్లి, ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసి వే బ్రిడ్జ్ లో జరుగుతున్న అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా అమాయకులను బలి చేసేందుకు కేఓసి అధికారులు కుయుక్తులకు తెరలేపారు. దిగుమతిలో కూడా తూకంలో తేడా వస్తుందని మీడియా ప్రతినిధులు ఏరియా జిఎం దృష్టికి తీసుకువెళ్లారు. కే ఓసి లో బ్లాస్టింగ్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కమల్దీప్ ను వివరణ తీసుకోమంటూ ఇల్లెందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య సూచించారు. జిఎం సూచన మేరకు మీడియా ప్రతినిధులు బ్లాస్టింగ్ ఇన్చార్జి అయిన కమల్దీప్ ను వివరణ కోరారు. కొంతకాలం కిందట తేడా రావడంతో మాన్యువల్ కాటా పెట్టించడం జరిగిందని మాత్రమే అతను తెలిపారు. కాగా అసలు వే బ్రిడ్జి పర్యవేక్షణ బాధ్యులపై చర్యలకు ఉపక్రమించకుండా ఏమాత్రం సంబంధంలేని బ్లాస్టింగ్ ఇన్చార్జిని బలి చేసేందుకు కేఓసి ఉన్నతాధికారులు కమల్దీప్పైకి తెర లేపారు. బ్లాస్టింగ్ ఇన్చార్జిని బాధ్యుడు నీ చేస్తూ అతనికి మెమొలు జారీ చేయడంపై కేఓసి అధికారుల తీరూ పట్ల విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## గురుదేవ్ విద్యాలయం విద్యార్థి ఉత్తమ ప్రదర్శన

- సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**చర్ల, ఫిబ్రవరి 19: (ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని గురుదేవ్ విద్యాలయం విద్యార్థి కొమ్మ ధ్యాన సాయి విశ్వక్ సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయి ఎంపికకు అర్హత సాధించి పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చాడు. మండల జిల్లా స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన ఈ విద్యార్థి శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్ బి స్టేడియం లో నిర్వహించబడే సీఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి ప్రతిభకు తోడ్పడిన శారీరక విద్య ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కొమ్మ ధ్యాన సాయి విశ్వక్ రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని పాఠశాల కుటుంబం ఆకాంక్షించింది.

## వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

- బంజారా సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే జారే





**దమ్మపేట, ఫిబ్రవరి. 19, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా సమాజం ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై ప్రత్యేకంగా పాల్గొన్నారు. మొదటగా మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన ఎమ్మెల్యే, అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం సమాజ ఐక్యతకు, అభ్యున్నతికి మార్గదర్శకమైందని అన్నారు. సేవా తత్వం, పరస్పర సహకారం, సామరస్య భావంతో సమాజం ముందుకు సాగాలని సూచించారు. బంజారా సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, వారి ఆర్థిక పురోగతికి అవసరమైన మద్దతు నిరంతరం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బంజారా సంఘ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారుల విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పాల్వంచ, ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి** దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఫిసికల్ ఎడ్యుకేషన్ , దోమలగూడ లో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాలలో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు, రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్ , సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని అన్నారు . శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు. దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు . విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలం మండలానికి చెందిన జైష్ణవి డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి సాధించగా, అదే మండలానికి చెందిన చాతుర్య ద్వితీయ స్థానం పొందారు. దమ్మపేట మండలం నుండి శశిముఖ శ్రీ హర్షవర్ధన్ 50 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహుమతి సాధించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసిఫ్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించగా, చరణ్ డిస్కస్ త్రోలో ద్వితీయ బహుమతి సాధించారు. లక్ష్మీదేవిపల్లి మండలం నుండి అనురాధ లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి సాధించగా, మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ బహుమతి పొందారు. చుంచుపల్లి మండలం నుండి సాయిచరణ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. మణుగూరు ప్రాంతానికి చెందిన భవాని లెమన్ అండ్ స్పూన్ పోటీలో ద్వితీయ బహుమతి, అనిత తృతీయ బహుమతి సాధించారు.మొత్తం నాలుగు ప్రథమ, నాలుగు ద్వితీయ, మూడు తృతీయ స్థానాలతో జిల్లా దివ్యాంగ విద్యార్థులు 11 పతకాలను సాధించి విశేష ప్రతిభ చాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి , సెక్టోరియల్ అధికారులు యస్.కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకులు సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభకర్,నాగలక్ష్మి ,జానకి, నాగశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి 15వ వార్షికోత్సవం

- నవభారత్ నేత్ర వైద్య కేంద్రం పాల్వంచ లో 15 ఏళ్లలో 28వేల ఉచిత కంటి ఆపరేషన్లు
- ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల పేద ప్రజలకు ఒక వరం లాంటిది
- ఏవో దేవచందర్రావు







**పాల్వంచ, ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, నవభారత్ నేత్ర వైద్య కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వెలుగుగా నిలిచింది పాల్వంచలో నవభారత్ సహకారంతో నవ నగర్ లో 2011 ఫిబ్రవరి 19న ఈ సంస్థను నెలకొల్పారు అప్పటినుంచి ఇప్పటివరకు ఈ సంస్థ ఆధ్వర్యంలో 5.40 లక్షల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 56వేల మందికి పైగా శాస్త్ర చికిత్సలు నిర్వహించారు వారిలో 27,728 మందికి ఉచితంగా శాస్త్ర చికిత్స చేసి మానవత్వాన్ని చాటుకున్నారు, అనునిత్యం 215 మందికి పైగా జిల్లా నుంచి కాకుండా పొరుగు జిల్లాల నుంచి కంటి వ్యాధి గ్రహస్తులు ఈ ఆస్పత్రికి వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకుంటున్నారు, ఆర్థిక స్తోమత లేకుండా నిరుపేదలైన వారికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి చూపు ప్రసాదించడం వీరి లక్ష్యం. ఆస్పత్రిలో అధునాతనమైన సుమారు కోటి విలువగల ఎక్యూమెంట్ తో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాలతో సమానంగా కంటి పరీక్షలో నిర్వహించి శాస్త్ర చికిత్సలు చేయడంతో విశేష ఆదరణ పొందింది. సంపన్నుల నుంచి సామాన్యుల వరకు ఇక్కడే కంటి వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ కేంద్రానికి అనుసంధానంగా జిల్లా వ్యాప్తంగా 10 సబ్ సెంటర్లను ( సుజాత నగర్, జూలూరుపాడు, తల్లాడ , కల్లూరు, టేకులపల్లి, ఎల్లందు, చంద్రుగుండ, మణుగూరు, ఆశ్వాపురం, చర్ల లలో ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలకు సైతం సేవలను విస్తృత పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సెంటర్ ఛాంపియన్ డా. ఆదిత్య కపూర్, డా. హార్దిక్, డా. అనూష, డా. నికితా చౌదరి, డా ఐశ్వర్య శశి, డా. రాజేష్ పాల్ , నవభారత్ నేత్ర వైద్య కేంద్రం అడ్మినిస్ట్రేటర్ దేవిచందర్ రావు ,హైదరాబాద్ కు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్‌రావు, రీజనల్ హెడ్ సందీప్ రావు గారు. హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నిరుపేదలకు ఉచిత వైద్యం**

దేవిచందర్ రావు అడ్మినిస్ట్రేటివ్ అధికారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్ వి ప్రసాద్ వైద్యశాల నిర్మించడం ఇక్కడ ఉన్న ప్రజలకు ఒక వరం లాంటిది. కంటి చూపు తగ్గి రుగ్మలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు ఎల్.వి . ప్రసాద్ కంటి ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్నామని, వారికి సైతం కార్పొరేట్ స్థాయిలో తక్కువ ఖర్చుతో అన్ని రకాల కంటి పరీక్షలు అందజేస్తున్నామన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం



**పాల్వంచ, ఫిబ్రవరి 19 ,ప్రజాజ్యోతి:**కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు , గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు రేణుక చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అన్నారు, అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

## మిత్రుడి పాడె మోసిన ఎమ్మెల్యే

- కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్యే



**ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:**తన చిరకాల మిత్రుడు, ఆప్తుడైన గుడివాడ నాగేశ్వరరావు అకాల మరణం పట్ల ఎమ్మెల్యే కన్నీటి పర్వంతమయ్యారు. సుమారుగా 40 ఏళ్ల స్నేహితునిగా కొనసాగిన గుడివాడ నాగేశ్వరరావు బుధవారం రాత్రి గుండెపోటుతో ఖమ్మం ఓ వైద్యశాలలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య హుటాహుటిన మృతుడి స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గురువారం తన మిత్రుడి అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా పాడె మోశారు. గుడివాడ నాగేశ్వరరావు కుటుంబానికి తనకు ఎంతో సాన్నిహిత్య సంబంధాలు ఉన్నాయని, తన మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమని వ్యక్తం చేశారు.

## కేఓసీలో విజిలెన్స్ విచారణ షురూ



**టేకులపల్లి,ఫిబ్రవరి19,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా టేకులపల్లి మండల కోయగూడెం ఓసిలో వే బ్రిడ్జిలో తలెత్తిన సాంకేతిక లోపం వలన అధికంగా బొగ్గు రవాణా,పేలుడు పదార్థాల దిగుమతుల్లో కూడా తేడాలు రావడంపై మూడు రోజులుగా పత్రికల్లో కథనాలు వస్తున్న నేపథ్యంలో భాగంగా గురువారం కోయగూడెం ఓసి లో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు.వే బ్రిడ్జిని తనిఖీ చేశారు. వే బ్రిడ్జ్ లో సాంకేతిక సమస్య ఉన్నట్లుగా గుర్తించినట్లు సమాచారం. ప్రతిరోజు పర్యవేక్షించాల్సిన లోర్ సెల్స్ సెన్సార్లను అక్కడ విధు లు వర్తించే సిబ్బంది పర్యవేక్షించలేదన్నట్లుగా తెలుస్తుంది.కాగా విజిలెన్స్ విచారణను అధికారులు గోప్యంగా ఉంచడం సర్వత్రన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## రైతులకు సమగ్ర సస్యరక్షణ పైన మానవ వనరుల శిక్షణ



**టేకులపల్లి,ఫిబ్రవరి19,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల ముత్యాలంపాడు రైతు వేదిక లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం (సీఐపీఎంసీ ) హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతుల కు వరి, మొక్కజొన్న,ఇతర రబీ పంటలలో సమగ్ర సస్య రక్షణ పైన మానవ వనరుల శిక్షణ (ఎచ్ఆర్డి ) కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముందుగా సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ (సీఐపీఎంసీ ), హైదరాబాద్ ఇన్చార్జివెంకటరెడ్డి,ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతుల కోసం కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం, హైద్రాబాద్ నుంచి చేపడుతున్న పొలంబడి, రాపిడ్ రోవింగ్ సర్వేస్ , ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ అఫ్ బయో– పెస్టిసైడ్స్ , బయో – కంట్రోల్ ఏజెంట్స్ , ఎచ్ఆర్ డి వంటి రెండు, ఐదు రోజుల వివిధ రకాల శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ఉదయశంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన బంతి, ప్రొద్దు తిరుగు లాంటి ఎర పంటలు, తూనీగ, గొల్లభామ, పెంకు పురుగు, తేనెటీగ, సాలె పురుగు, అల్లిక రెక్కల పురుగు లాంటి మిత్ర పురుగులు, ట్రైకోగ్రామ గుడ్డు పరాన్న జీవుల గురించి చెప్పి రైతుల ద్వార మిత్ర పురుగు వి / ఎస్ . శత్రు పురుగుల గ్రూప్ డైన మిక్స్ (గ్రూప్ ఆక్టివిటీ ) చేయించారు. హొన్నప్పగౌడ,ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి చెప్పి డెమో చూపించారు. వెంకట రెడ్డి ,ఎన్ పి ఎస్ ఎస్ అనే కేంద్ర ప్రభుత్వ రూపొందించిన మొబైల్ యాప్ సస్య రక్షణలో ఏ విధంగా వాడాలో వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు పాల్గొని రైతులు తప్పనిసరిగా సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని పిలుపు ఇచ్చి,రైతులకు మార్గదర్శనం చేశారు.క్షేత్ర ప్రదర్శనలో భాగంగా వ్యవసాయ క్షేత్రంలో లింగకర్షక బట్టలు పెట్టి వాటి వాడకాన్నిరైతులకు వివరించారు.మొక్కజొన్న పొలంలో మిత్రపురుగులైన రెడువిడ్ పురుగులను,ట్రైకోకార్డ్ లను విడుదల చేశారు. రైతులకు ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ పాల్గొని రైతులకు మార్గదర్శకం చేసారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణి,రమేష్ 100మంది రైతులు,పురుగుమందుల డీలర్లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి అమ్మవారికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ, ఫిబ్రవరి 19 ,ప్రజా జ్యోతి** పాల్వంచ మండల పరిధిలోని కెపి జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రతి గురువారం మాదిరిగా 108 సువర్ణ పుష్పాలతో పుష్పార్చన పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు, ముందుగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఆలయ ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, సభ్యులు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, భూక్యా గిరిప్రసాద్ , భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

- రూ. 1.59 కోట్లు పేరుకుపోయిన బకాయిలు
- కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు!
- క్వార్టర్లను సంస్థకు అప్పగించిన వైనం
- ఏళ్ల తరబడి ఉన్న వారి రెంట్ ఎవరు కట్టెనో!
- క్వార్టర్లను స్వాధీనం చేసుకున్న సమయంలో రెంట్ వసూల్ చేయరా
- నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు...!
- వారు ఆ క్వార్టర్లను కిరాయిలకు ఇచ్చిన వైనం
- అనర్హత క్వార్టర్ల లెక్క తేల్చరూ..!
- క్వార్టర్ల కేటాయింపు వెనుక మతలబు ఏమిటో
- అధికారులు జర దృష్టి సాధించరూ...!




# క్వార్టర్ల రెంట్ బకాయి వసూళ్లకు బాధ్యులేవరూ..!

**సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికులకు సింగరేణి క్వార్టర్లను కేటాయించడం సర్వసాధారణం. కానీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం క్వార్టర్ల కేటాయింపు పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుందని చెప్పొచ్చు. ఇలా ఇష్టం వచ్చినట్లు ఇప్పుడు ముబ్బడిగా క్వార్టర్లను కేటాయించడం వల్ల రూ. కోట్లు రెంట్ ల రూపంలో బకాయిలు పేరుకుపోయి వస్తువులు కష్టతరమయ్యే పరిస్థితి నెలకొంది. అసలు కాంట్రాక్టు ఉద్యోగులకు ఏ ప్రాతిపదికన క్వార్టర్లను కేటాయించారో అర్థంకాని ప్రశ్నగానే మిగిలిపోయింది. ఇలా ఇష్టానుసారంగా క్వార్టర్ల కేటాయింపు వల్ల ఇల్లందు ఏరియాలో సుమారుగా రూ. 1.59 కోట్ల వరకు రెంట్ బకాయిలు పెరిగిపోయాయి. ఇప్పుడు ఆ రెంట్ బకాయిల వసూళ్లకు బాధ్యులేవరో తెలియాల్సి ఉంది.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

సంస్థలో పదుల సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించగా ఏళ్ల తరబడి ఉండి ఈ మధ్యకాలంలో ఒకరిద్దరు ఆ క్వార్టర్లను సంస్థకు అప్పగించినట్లు సమాచారం, అధికారులైన క్వార్టర్స్ ను స్వాధీనం చేసుకునే సమయంలో ఆ క్వార్టర్లకు సంబంధించిన రెంటు బకాయి ఎంత ఉందో అంత చెల్లించిన తర్వాతనే స్వాధీనం చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరించారోనన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అంతేకాకుండా ఒక నెల.. రెండు నెలలు రెంట్ చెల్లించకపోతే నోటీసులు ఇచ్చి అయినప్పటికీ స్పందించని పక్షంలో విద్యుత్, నీటి సరఫరా బందు చేసే అధికారులు ఏళ్ల తరబడి ఎందుకు పట్టించుకోలేదో అర్థం కాని పరిస్థితి. ప్రస్తుతం ఆ క్వార్టర్స్ అప్పగించడంతో వాటిపై ఉన్న రెంట్ బకాయిలు ఎవరు చెల్లిస్తారో తెలియాల్సి ఉంది. అసలు నిబంధనలను భేఖాతర్ చేస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడమే కాకుండా రూ. లక్షల్లో రెంట్ బకాయిలను సైతం వదిలివేయడం వెనుక మర్మమేమిటని, ఎవరి ప్రయోజనాల కోసం ఇలా వ్యవహరిస్తున్నారని కార్మికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అదికాక క్వార్టర్లలో వారైనా ఉన్నారా అంటే పొరపాటే.. దర్జాగా ఆ క్వార్టర్లను బయట వ్యక్తులకు కిరాయిలకు ఇస్తూ నెల నెల రెంట్ తీసుకోవడం జరుగుతుందనేది పక్కా సమాచారం. కానీ ఆ తీసుకున్న కిరాయిని సంస్థకు చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారనేది వాస్తవం. ఇలా ఇల్లందు ఏరియా వ్యాప్తంగా పదుల సంఖ్యలో అనర్హత క్వార్టర్స్ కు సంబంధించిన లెక్క తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరీ ముఖ్యంగా అనర్హులకు క్వార్టర్ల కేటాయింపు వెనుక మతలబు ఏమిటో అర్థంకాని పరిస్థితి, ఇలా సంస్థ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టు ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయింపు విషయంపై అధికారులు చొరవ చూపి సమగ్ర విచారణ జరిపితే మరెన్నో నిజాలు బహిర్గతం అవుతాయనేది వాస్తవం. సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఒక సంవత్సరం కాల పరిమితితో సంస్థ క్వార్టర్ ను కేటాయించింది. ఆ సంవత్సర కాలపరిమితి పూర్తయిన తర్వాత ఆ క్వార్టర్స్ ను స్వాధీనం చేసుకోవాల్సింది పోయి అప్పటి అధికారులు సైతం కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించారనేది స్పష్టమవుతుంది. సదరు కాంట్రాక్టు ఉద్యోగి సుమారుగా 8 ఏళ్లకు పైగా ఆ క్వార్టర్స్ ను వినియోగించుకున్నట్లు సమాచారం. సదరు కాంట్రాక్ట్ ఉద్యోగి కొంత సమయస్ఫూర్తితో ఆ క్వార్టర్స్ ను సంస్థకు అప్పగించడం జరిగింది. ఆ సమయంలోనైనా సంబంధిత అధికారులు కోటర్స్ కు సంబంధించిన బకాయిలు చెల్లించారా... పెండింగ్ లో ఉన్నాయని తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ క్వార్టర్ ను సింగరేణి సంస్థకు అప్పగించి సంవత్సర కాలం పూర్తినప్పటికీ నేటి వరకు ఇలాంటి రెంటు బకాయిలు వసూలు చేసిన దాఖలాలు లేవని తెలుస్తుంది. ఇలా వ్యవహరించడం వల్లనే క్వార్టర్స్ రెంటు బకాయిలు భారీగా పేరుకుపోయాయని స్పష్టమవుతుంది. అంతేకాకుండా సింగరేణి క్వార్టర్లలో ఉండి వాటిని సంస్థకు అప్పగించిన వారు సైతం ప్రస్తుతం ఏదో ఒక విభాగంలో పని చేస్తూ ఉన్నందున వారెవరో తెలుసుకొని ఆయా క్వార్టర్ల పై పేరుకుపోయిన రెంట్ బకాయిలను వసూలు చేసేలా చూడాలని, లేనియెడల మరింత బకాయిలు పెరిగిపోయే ప్రమాదం లేకపోలేదని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.